APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు — తెలుగు దినపత్రిక

అనంతపురం | శుక్రవారం 2 అక్టోబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 94 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-



## ఫారం- 6లో మార్పులకు ఎవరు ఆదేశించారు

- ఈసీపై రాహుల్ గాంధీ ప్రశ్నలు
- ఈసీపై మరోసారి రాహుల్ ప్రశ్నల వర్షం
- ఫారం- 6లో మార్పులు చేయాలని టీసీఎస్‌ను ఎవరు ఆదేశించారన్న రాహుల్
- దానిపై టీసీఎస్‌లో ఎవరు సంతకం చేశారని నిలదీసిన కాంగ్రెస్ అగ్రనేత



## కెప్టెన్ మచ్చర్‌ను చూసి భారతదేశం గర్విస్తోంది

- 174 మంది ప్రాణాలు కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు
- తీవ్రంగా గాయపడినా ప్రయాణికుల ప్రాణాల కోసం పోరాడిన పైలట్
- విమానాన్ని దారి మళ్లించి సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండింగ్
- పైలట్ ధైర్యాన్ని ప్రశంసించిన ట్రంప్

## నెల రోజుల్లో డీఎస్సీ 2.0



- అధికారులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు
- నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు ఆదేశం
- పదో తరగతి ఫలితాల కోసం 'మిషన్ మార్చ్' పకడ్బందీగా అమలు
- యూనివర్సిటీల్లో 1523 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు
- స్కూల్ డ్రాపౌట్ల నివారణకు 'జీరో డ్రాప్ అవుట్ మిషన్'
- విశాఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల గుర్తుగా ప్రతిష్ఠాత్మక గ్రంథాలయం

# డ్వాక్రా రుణంతో వ్యాపారం

- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం
- స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు లేకుండా గొడ్డలి పార్టీ అడ్డుకుంటోంది
- పేదలకు న్యాయం చేయాలన్న బాధ్యతతో మేం పనిచేస్తున్నాం
- రేపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- డ్వాక్రా రుణంతో కిరాణా వ్యాపారం.. వాట్సాప్‌తో ఆర్డర్ల స్వీకరణ




**రేపల్లె**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన జీవోను హైకోర్టు కొట్టివేయడంతో న్యాయం కోసం సుప్రీంకోర్టుకు వెళ్తాం అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో పేదల సేవలో భాగంగా సీఎం చంద్రబాబు గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 1995లో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ తీసుకువచ్చాను. గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చాక దానిని 24 శాతానికి తగ్గించింది. దీంతో 16,800 మంది పదవులు పోయాయి. ఇప్పుడు మళ్లీ - మిగతా3లో

## మరో 15 రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు రాక

- 'ఎల్ నినో' ఎఫెక్ట్ ఎప్పటి వరకు ఉంటుందంటే?
- భారత వాతావరణ శాఖ కీలక ప్రకటన
- అక్టోబరు 15 నుంచి 21 మధ్య దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు వచ్చే ఛాన్స్ ఉందని వెల్లడి
- మరో కొద్ది రోజుల్లో నైరుతి రుతుపవనాలు ముగియనున్నాయన్న ఐఎండీ




# రాయలసీమ దశ మార్చేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్

- లక్ష కోట్లతో బృహత్ ప్రణాళిక
- రాయలసీమను ఫ్రూట్ బౌల్‌గా మార్చే గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం
- రూ.1 లక్ష కోట్ల భారీ బడ్జెట్‌తో మూడు దశల్లో ప్రాజెక్టు అమలు
- మదనపల్లెలో నిర్మల, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా పనుల ప్రారంభం
- భారత్‌లోనే తొలి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు శంకుస్థాపన
- పది జిల్లాల్లో ఉద్యాన సాగు విస్తరణ.. 9.6 లక్షల మంది రైతులకు లబ్ధి



**అమరావతి**

రాయలసీమ రూపురేఖలను సమూలంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్తర ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతాన్ని దేశానికే 'ఫ్రూట్ బౌల్'గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' ఏర్పాటుకు అంకురార్పణ చేసింది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టు పనులను లాంఛనంగా ప్రారంభించారు. సుమా రు రూ. 1 లక్ష కోట్ల భారీ వ్యయంతో మూడు దశల్లో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 40,352 కోట్లు భరించనుండగా, ప్రైవేటు రంగం నుంచి రూ. 60,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా - మిగతా3లో



## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

## 'డొక్కా సీతమ్మ భోజన పథకం'పై నిత్యావసర ధరల ప్రభావం

- వేలాది విద్యార్థులకు అవస్థలు
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను నిత్యావసర ధరల పెరుగుదల ప్రభావితం చేస్తోంది
- సరకుల ధరలు అనూహ్యంగా తరచూ పెరుగుతుండటం పథకం అమలుపై భారం పడుతోంది.



**అమరావతి**

బడి పిల్లల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' నిర్వహణ ప్రస్తుతం కత్తిమీద సాములా మారింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుండటం, ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో పథకం అమలు ప్రశ్నార్థకంగా మారుతోంది. వంటనూనె, కందిపప్పు, గ్యాస్, ఉల్లిపాయలు, కూరగాయల ధరలు అనూహ్యంగా పెరుగుతుండటంతో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించడం నిర్వాహకులకు అసాధ్యంగా మారుతోంది. - మిగతా3లో

## సీఈసీ రాజీనామా చేయాల్సిందే

- లేదంటే జంతర్ మంతర్ వద్ద మళ్లీ నిరసనలు: దీప్కే వార్నింగ్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను చేయాలని సీజేపీ డిమాండ్
- లేనిపక్షంలో నిరసనలు చేపడతామని హెచ్చరిక
- అక్టోబర్ 2 నుంచి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు



# పల్లె పల్లెలో పల్లె పండుగ..!"

.....కూటమి ప్రభుత్వం వచ్చాకనే మారుమూల ప్రాంతానికి కూడా రోడ్లు

....20ఏళ్ల రోడ్ల సమస్యలకు కూడా పరిష్కారం లభించింది..ఎమ్మెల్యే దగ్గుపాటి

.....పల్లె పండుగ పేరుతో కనివిని ఎరుగని రీతిలో ఎన్ని గ్రామాలకు రోడ్లు వేస్తున్నాం

..... ఏ.నారాయణపురం పంచాయితీలో పల్లె పండుగ 3.0...

...పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

# రాయల సీమ



అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## 60 ఏళ్లకు....ఆనంద పాళ్యం

# జనానికి ఆనందం..!!

....60 ఏళ్ల రోడ్డు కలను నెరవేర్చిన మంత్రి సవిత

.....గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

....రూ.2.24 కోట్లతో రహదారి, సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సవిత









పరిగి అక్టోబర్ 1 తెలుగు స్వరం.

పెనుకొండ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడమే లక్ష్యంగా రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు.పరిగి మండలం మోద పంచాయతీ పరిధిలోని ఆనందపాళ్యం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. అనంతరం మోద గ్రామం నుంచి ఆనందపాళ్యం గ్రామం వరకు రూ.75 లక్షల నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అదేవిధంగా పరిగి మండలం మోద పంచాయతీ పరిధిలోని పుట్టగూర్లపల్లి గ్రామంలో రూ.49 లక్షల నిధులతో పూర్తి చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా రహదారి సమస్యతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల కల - మిగతా3లో

## అతిపెద్ద ఉద్యానవన క్షేత్రంగా

# రాయలసీమ

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అక్టోబర్ 2న రూ.లక్ష కోట్లతో హార్టీకల్చర్ హబ్ ఏర్పాటు

సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ పవన్ చేతుల మీదుగా శ్రీకారం

మారనున్న రాయలసీమ రూపు రేఖలు.. రూ.26 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టుల పూర్తి

రోడ్లు సహా ఇతర మౌలిక సదుపాయాల కల్పన

కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు : మంత్రి సవిత



పెనుకొండ అక్టోబర్ 01 తెలుగు స్వరం:

రూ.లక్ష కోట్లతో ప్రారంభించనున్న హార్టీకల్చర్ హబ్ తో దేశంలోనే రాయలసీమ అతిపెద్ద ఉద్యానవన క్షేత్రంగా మారబోతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వెలిబుచ్చారు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) ద్వారా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శుక్రవారం శ్రీకారం చుడుతున్నామన్నారు. సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఈ ప్రాజెక్ట్ ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. గ్లోబర్ హార్టీకల్చర్ హబ్ తో రాయలసీమ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ఒకప్పుడు రాళ్లసీమ మారిన రాయలసీమ సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో సస్యశ్యామలంగా మారుతోందన్నారు. ఇప్పటికే రాయసీమలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పెద్ద ఎత్తున చేపట్టారన్నారు. ఇపుడు రూ.లక్ష కోట్లతో - మిగతా3లో

## ప్రజల కోసం..

# ప్రజలతో.. ప్రజల చేత 2.0..!!

.....పేదల సేవలో 2.0: సంక్షేమం - అభివృద్ధి లక్ష్యంగా సమర్థవంతమైన పాలన

....సమగ్ర అభివృద్ధికి ప్రజా భాగస్వామ్యమే ప్రాధాన్యం

....అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు

....పేదల ముఖాల్లో చిరునవ్వులు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



# 60 ఏళ్లకు....ఆనంద పాళ్యం జనానికి ఆనందం..!!

-మొదటిపేజీ తరువాయి

నెరవేరడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. శాసనకోట నుంచి బాలిరెడ్డిపల్లి గ్రామం వరకు రూ.1 కోటి నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. అనంతరం శాసనకోట గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణను ప్రోత్సహించేందుకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న పశువుల దాణా పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే పశుపోషకులకు ఉపయోగపడే సబ్సిడీ గడ్డి కత్తిరించే యంత్రాలను ప్రారంభించారు. రైతులు, పశుపోషకులకు ప్రభుత్వ పథకాలను చేరువ చేసి వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.ఆనందపాళ్యం గ్రామంలో ఎస్సీ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు సబ్సిడీపై మంజూరైన రెండు ఐస్‌క్రీమ్ బైక్‌లను కూడా మంత్రి సవిత ప్రారంభించారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇటువంటి పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ, ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



60 ఏళ్ల రోడ్డు కల నెరవేరింది

తమ గ్రామానికి దశాబ్దాలుగా రోడ్డు సౌకర్యం కోసం ఎదురుచూస్తున్నామని, ఇప్పటివరకు ఎంతోమంది నాయకులు వచ్చినా తమ సమస్య పరిష్కారం కాలేదని ఆనందపాళ్యం గ్రామస్తులు తెలిపారు. మంత్రి సవిత చొరవతో రహదారి నిర్మాణ పనులకు భూమిపూజ జరగడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. "మా గ్రామానికి ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు సమస్య ఉంది. ఎంతోమంది ఎమ్మెల్యేలు, మంత్రులు వచ్చారు. కానీ మా సమస్యను ఎవరూ పరిష్కరించలేదు. మంత్రి సవితమ్మ చొరవతో మా 60 ఏళ్ల రోడ్డు కల నెరవేరుతోంది" అని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, మౌలిక వసతుల కల్పనతో పాటు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. బీబీ రాంజీ పథకం ద్వారా చేపడుతున్న రహదారి అభివృద్ధి పనులతో గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం.. ప్రజలతో.. ప్రజల చేత 2.0..!!

**నల్లమాడ,అక్టోబర్,01 తెలుగు స్వరం.** నల్లమాడలో "పేదల సేవలో 2.0" (ప్రజల కోసం... ప్రజలతో... ప్రజల చేత...) కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సమాజంలో వెనుకబడిన, పేద ప్రజల ఆర్థిక పురోగతి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె మరియు మాజీ మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ మరియు పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం సమాజంలోని ప్రతి తరగతికి, పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజల భాగస్వామ్యంపై పిలుపునిచ్చారు.సంజీవని పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 'పేషెంట్ కేర్ యూనిట్' ద్వారా ఆపరేషన్ పూర్తయ్యే వరకు రోగులను ఫాలోఅప్ చేస్తున్నామని తెలిపారు. 104 వాహనాల ద్వారా ఇంటి వద్దకే వచ్చి రూ.5,000 నుండి రూ.6,000 విలువైన పరీక్షలను ఉచితంగా చేస్తున్నామని, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వీటికి అనుసంధానం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో ప్రతి ఏటా సుమారు రూ.400 కోట్లు 'తల్లికి వందనం' ద్వారా ఖర్చు చేస్తున్నామని, ప్రతి తల్లీ తమ పిల్లలను తప్పకుండా చదివించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని కోరారు. జిల్లాలో నెలకు రూ.113 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ మరియు పిఎమ్ కిసాన్ ద్వారా జిల్లా రైతులకు రూ.513 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.ఉద్యానవన రైతులకు మేలు చేకూరేలా లక్ష కోట్ల అంచనాతో హార్టికల్చర్



హబ్ ప్రాజెక్ట్ ప్రారంభమవుతోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమతో పాటు మన శ్రీ సత్యసాయి జిల్లా మరింత అభివృద్ధి చెందాలని కాంక్షించారు.కియా పరిశ్రమ రాకతో ఏ విధంగా అనుబంధ పరిశ్రమలు వచ్చి ఉపాధి పెరిగిందో, అలాగే రూ.15,000 కోట్ల భారీ నిధులతో వస్తున్న భెల్ (దీఎజుూ) - ఏడిఏ (ూణూ) ప్రాజెక్ట్ వల్ల పుట్టపర్తి నియోజకవర్గంలో తలసరి ఆదాయం, గ్రామీణ ప్రగతి, ఉద్యోగావకాశాలు విపరీతంగా పెరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని పేర్కొన్నారు. నిర్మించిన రహదారులు, డ్రైనేజీలు, మరుగుదొడ్లు వంటి ప్రభుత్వ ఆస్తులను తమ సొంత ఆస్తులుగా భావించి పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.అర్హత ఉండి పింఛన్లు లేదా నేతన్న నేస్తం వంటి పథకాలు అందని వారికి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు పేద కుటుంబాలకు తోడ్పాటునందిస్తూ ఉద్యోగ, ఉపాధి మార్గాలు చూపేలా 'మార్గదర్శి'గా నిలవాలని కోరారు.పుట్టపర్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ

అప్పుల భారం తీవ్రంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం కేవలం ఓట్ల రాజకీయాల కోసం కాకుండా రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల బాగు కోసమే అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. మన రాష్ట్రంలో ఒక్కో కుటుంబానికి దాదాపు ?1.30 లక్షల నుండి ?1.50 లక్షల వరకు సంక్షేమ లబ్ధి అందుతోందని వివరించారు. జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు సకాలంలో స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. నల్లమాడ రైతులకు విత్తన ఉలవలు కావాలని కోరగానే, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రికార్డు సమయంలో మంజూరు చేశారని గుర్తుచేశారు.రెవెన్యూ, హౌసింగ్ వంటి శాఖలకు సంబంధించి సాంకేతిక, నిబంధనల పరమైన కారణాల వల్ల పనుల్లో ఆలస్యం జరిగితే, అధికారులే నేరుగా ప్రజలకు వివరంగా స్పష్టత ఇవ్వాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, గ్రామాల అభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడే నాయకులను ప్రజలు యోచించి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం నల్లమడ మండలంలో 'మార్గదర్శి'గా సేవలు అందించిన పలువురిని సభా వేదికగా అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,నల్లమాడ తహసీల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి,ఎంపిడిఓ అంజనప్ప,మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రతినిధులు, పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు, ఆటో డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అతిపెద్ద ఉద్యానవన క్షేత్రంగా రాయలసీమ

-మొదటిపేజీ తరువాయి

రాయలసీమలో హార్టీకల్చర్ హబ్ ఏర్పాటుకు నిర్ణయించారన్నారు. ఈ ప్రాజెక్టుతో రాయలసీమలో వాణిజ్య పంటలు సాగుకు పెద్ద ఎత్తున అవకాశం కలుగుతుందన్నారు. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో రాయలసీమ దేశంలో అతిపెద్ద వ్యవసాయ క్షేత్రంగా ఆవిర్భవించనుందని మంత్రి సవిత తెలిపారు.

**రూ.26 వేల కోట్ల సాగునీటి ప్రాజెక్టుల పూర్తి**

హార్టీకల్చర్ హబ్ ప్రాజెక్టులో భాగంగా 13 జిల్లాల పరిధిలోని 201 క్లస్టర్లలో వినూత్న పంటల సాగును ప్రోత్సహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 14.41 లక్షల హెక్టార్లకు ఉద్యానవన సాగు విస్తీర్ణం పెరుగుతుందన్నారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి పెంచేలా మైక్రో ఇరిగేషన్ కు మరింతపెద్ద పీట వేస్తున్నామన్నారు. పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. సాగునీటి రంగానికి రూ. 26 వేల కోట్లను వెచ్చిస్తున్నామని, ఈ నిధులతో రాయలసీమలోని 52 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయనున్నామని తెలిపారు. పంట నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాటి ద్వారా పంట వృథాను అరికట్టడమే కాకుండా, రైతులకు ఆర్థిక మేలు కలుగుతుందన్నారు.

**రాయలసీమకు సాగు, తాగునీరిచ్చిన ఘనత చంద్రబాబుదే..**

అయిదేళ్ల ఏళ్ల జగన్ పాలనలో రాయలసీమకు, ఈ ప్రాంత రైతంగానికి చేసిందేమీ లేదని మంత్రి సవిత విమర్శించారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన ఘనత అన్న ఎన్టీఆర్ ది, సీఎం చంద్రబాబుదేనన్నారు. మడకశిరకు, కుప్పానికి, పులివెందులకు కృష్ణా జలాలు అందించన ఘనత సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమలోని ప్రతి ఎకరాకూ నీరందిస్తామని మంత్రి సవిత తెలిపారు.

**నేడు(అక్టోబర్ 2న) హార్టీకల్చర్ హబ్ కు శ్రీకారం**

రాయలసీమలో ఒకవైపు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో పెద్ద ఎత్తున పరిశ్రమలను కూటమి ప్రభుత్వం ఏర్పటు చేస్తోందని మంత్రి సవిత తెలిపారు. అక్టోబర్ రెండో తేదీన గాంధీ మహాత్ముని జయంతి సందర్భంగా మదనపల్లెలో సీఎం చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా హార్టీకల్చర్ హబ్ కు శ్రీకారం చుడుతున్నామన్నారు. రూ.లక్ష కోట్లతో హార్టీకల్చర్ హబ్ ఏర్పాటుతో రాయలసీమ రూపు రేఖలే మారిపోతాయన్నారు. రాళ్ల సీమను రతనాల సీమగా మారుస్తున్న సీఎం చంద్రబాబునాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు.

## 'డొక్కా సీతమ్మ భోజన పథకం'పై నిత్యావసర ధరల ప్రభావం

-మొదటిపేజీ తరువాయి

ఈ ధరల ప్రభావం నేరుగా భోజన నాణ్యతపై పడుతుండటంతో వేలాది మంది విద్యార్థులు అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రస్తుతం మార్కెట్ రేట్లతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం పాత పద్ధతిలోనే వంట ఛార్జీలను చెల్లిస్తోంది. 1 నుంచి 5వ తరగతి విద్యార్థికి రోజుకు గరిష్ఠంగా రూ.7, ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు రూ.10, ఆపై తరగతుల వారికి రూ.17 చొప్పున మాత్రమే ఇస్తున్నారు. మార్కెట్‌లో ఏ వస్తువు ధర చూసినా మండిపోతుంటే, ప్రభుత్వం ఇచ్చే ఈ అరకొర నిధులతో నాణ్యమైన పౌష్టికాహారం ఎలా అందించగలమని నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు. ఎప్పటికప్పుడు మార్కెట్‌ని బట్టి ధరలను సవరించకపోవడమే ఈ దుస్థితికి కారణమని వాపోతున్నారు. అప్పులు తెచ్చి మరీ వంటలు: వైఎస్సార్ కడప జిల్లా వ్యాప్తంగా దాదాపు 60 వేల మందికి పైగా విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. అయితే నిధుల విడుదల విషయంలో అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం పథకం పాలిట శాపంగా మారింది. జిల్లాలో గత 3 నెలలుగా వంట ఛార్జీల బకాయిలు చెల్లించలేదు. బిల్లులు రాకపోయినా, విద్యార్థులు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో వంట కార్మికులు అప్పులు తెచ్చి మరీ వంటలు వండుతున్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోతే వడ్డీలకు తెచ్చి ఎంతకాలం భారం మోయాలని వంట కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఒకేసారి ధరలను ఖరారు చేయడం కాకుండా, మార్కెట్ ధరలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మెనూ ఛార్జీలను సవరించాలని క్షేత్రస్థాయి నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) నేతృత్వంలో తరచూ మార్కెట్ ధరలపై సమీక్ష జరిపి, వంట ఛార్జీలను పెంచాలని కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోతే, మధ్యాహ్న భోజన పథకం మరింత కుంటుపడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## పల్లె పల్లెలో పల్లె పండుగ..!"

**అనంతపురం, అక్టోబర్ 01 తెలుగు స్వరం.**



కూటమి ప్రభుత్వం వచ్చాక మారుమూల ప్రాంతంలో కూడా కొత్త రోడ్లు కనిపిస్తున్నాయని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. అనంతపురం పరిధిలోని ఏ.నారాయణపురం పంచాయితీ ఏఎస్ఆర్ నగర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు. రాయల్ నగర్ లో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

- ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్లలో 1300 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలకు మహర్దశ వచ్చిందని అన్నారు. గతంలో గుంతల రోడ్లతో ప్రజలు నరకయాతన అనుభవించారన్నారు. రైజింగ్ రాయలసీమ పేరుతో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నారని.. మదనపల్లిలో 40 వేల కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. మరో 60 వేల కోట్ల రూపాయలు పిపిపి మోడల్ లో తీసుకొస్తున్నారన్నారు. హంద్రీనీవా కాలువను విస్తరించి అన్ని ప్రాంతాలకు నీరు అందిస్తున్నారన్నారు. 107 కోట్లతో అమృత్ స్కీం కింద ఇంటింటికి తాగునీరు అందించబోతున్నట్టు చెప్పారు. తాము చేస్తున్న అభివృద్ధి ప్రజలు పట్టం కడుతారని.. వచ్చే ఎన్నికల్లో 62 డివిజన్లు నాలుగు పంచాయతీల్లో విజయం సాధిస్తామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో రెండేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని.. ఆయన చొరవతో పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నారన్నారు. పల్లె పండుగ పేరుతో కనివిని ఎరుగని రీతిలో ఎన్ని గ్రామాలకు రోడ్లు వేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నారని.. ప్రతి గ్రామానికి రోడ్లు, డ్రైనేజీలతో పాటు తాగునీరు కూడా అందిస్తున్నారన్నారు.

## పెనుకొండ డీఎస్పీగా శివప్రసాద్ బాధ్యతల స్వీకరణ

**పెనుకొండ అక్టోబర్ 01 తెలుగు స్వరం:** పెనుకొండ డీఎస్పీగా శివప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై పెనుకొండకు వచ్చిన ఆయన గతంలో అనంతపురం మహిళా విభాగం డీఎస్పీగా విధులు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది డీఎస్పీ శివప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడతామన్నారు. డివిజన్‌లోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో పనిచేస్తున్న సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. పెనుకొండ పోలీస్ డివిజన్‌ను అగ్రగామిగా నిలిపేందుకు సమష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.



## రూ.16 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే....



**కదిరి, నంబులపూలకుంట, అక్టోబర్ 1 తెలుగు స్వరం (బ్యూరో)** పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా కదిరి రూరల్ మండల పరిధిలోని ఎన్‌హెచ్--42 నుంచి మోటుకుపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణా పనులకు రూ.16 లక్షలతో ఎమ్మెల్యేకందికుంట వెంకటప్రసాద్ గురువారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడటమే పల్లె పండుగ 3.0 ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో తల్లి కొడుకు కు రక్త గాయాలు....



**నంబులపూలకుంట, అక్టోబర్ 1 తెలుగు స్వరం (బ్యూరో)** ద్విచక్ర వాహనాన్ని మరో ద్విచక్ర వాహనం వెనకవైపు నుంచి ఢీకొన్న ప్రమాదంలో తల్లి కొడుకుకు తీవ్ర రక్త గాయాలైన సంఘటన నంబులపూలకుంట మండలంలోని బందారు చెట్ల పల్లి బ్రిడ్జివద్ద గురువారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు గాండ్లపెంట మండలం ఎర్ర జెన్ బైలు గ్రామానికి చెందిన ఫక్రు నిషా, కుమారుడు బావ ఇరువురు తమ సొంత పనులపై స్వగ్రామం నుంచిద్విచక్ర వాహనంలో అన్నమయ్య జిల్లా రాయచోటికి ప్రయాణిస్తూడగగా బందరు చెట్లపల్లి బ్రిడ్జి వద్ద వెనక భాగం నుంచి మరో ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి ఢీకొనంది. దీంతో తల్లి కుమారుడు ఇద్దరు కింద పడడంతో తల్లి ఫక్రునిసకు తలకు తీవ్ర రక్త గాయాలు కావడంతో ఆమెను 108 వాహనము ద్వారా మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఏనుకనుంచి ఢీకొన్న ద్విచక్ర వాహన దారుని వివరాలను పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## నెల రోజుల్లో డీఎస్సీ 2.0

నెల రోజుల్లోపు డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పోస్టింగ్ ఉత్తర్వుల జారీ వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. ఏపీ రిక్రూట్‌మెంట్ మోడల్‌ను దేశం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని, ఇతర రాష్ట్రాలు మన విధానాలను అనుసరించేలా సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు. పాఠశాల విద్యలో కీలక సంస్కరణలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. బడి మానేసే పిల్లల సమస్యపై సింగపూర్ హోంమంత్రి షణ్ముగం చేసిన సూచనలను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో 'జీరో డ్రాప్ అవుట్ మిషన్' చేపట్టాలని సూచించారు. డ్రాపౌట్ల నివారణలో సమాజంలోని పెద్దలను, స్థానిక ప్రముఖులను భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఉన్నత విద్యారంగంపై కూడా సమీక్షించిన లోకేశ్, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిందని, డిసెంబరులో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. రాష్ట్రంలో పలు ప్రతిష్ఠాత్మక ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, వాటికి అవసరమైన భూమిని గుర్తించాలని మంత్రి సూచించారు.

## వెంకటాపురం తండాలో బోరుబావి పనులు ప్రారంభం

ప్రజలకు తాగునీటి సమస్యలు రానివ్వడం - శ్రీరాములు



**పెనుకొండ అక్టోబర్ 01 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపాలిటీ 11వ వార్డు పరిధిలోని వెంకటాపురం తండాలో తాగునీటి సమస్య పరిష్కారానికి బోరుబావి ఏర్పాటుకు పనులు గురువారం ప్రారంభమయ్యాయి. రెండు రోజుల క్రితం వార్డు పర్యటనలో భాగంగా వెంకటాపురం తండాను సందర్శించిన మంత్రి సవితమ్మకు స్థానికులు తాగునీటి సమస్యను విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి సవితమ్మ సూచనల మేరకు బోరుబావి ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు బోర్‌వెల్ త్రవ్వకం పనులను ప్రారంభించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టిన మంత్రి సవితమ్మకు తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ అర్బన్ కన్వీనర్ శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, డ్వాక్రా రామాంజనేయులు, త్రివేంద్ర, రామలింగ, షౌకత్, దాదు, నారాయణ నాయక్, చంద్రకాంతమ్మ, బాబు నాయక్, అస్లాం, షఫీక్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నేడు పుల్లికుంట రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం.

పాల్గొననున్న ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ.



**అమరాపురం అక్టోబర్, 1, తెలుగు స్వరం,** అమరాపురం మండలంలో పల్లె పండుగ 3.0 భాగంగా పుల్లికుంట గ్రామానికి అమరాపురం నుండి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి శుక్రవారం ఉదయం 11 గంటలకు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు విచ్చేస్తున్నట్లు పుల్లికుంట టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి నాగరాజ్ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు తెలిపారు.ఎన్నో దశాబ్దాల కలను ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సీలు ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం బీటీ రోడ్డు మంజూరు చేయించారు. పుల్లికుంటరోడ్డు నిర్మాణమునకు 2 కోట్ల 40 లక్షల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. కావున మండల తెలుగుదేశం పార్టీ నాయకులు , కూటమి నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు సీనియర్ లీడర్లు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శకునప్ప, స్థానిక టిడిపి నాయకులు నాగరాజప్ప, రాజు యాదవ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ బాలుర , బాలురు,బాలికల కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక...



**నంబులపూలకుంట, అక్టోబర్ 1 తెలుగు స్వరం (బ్యూరో)** కదిరి పట్టణంలోని ఈ నెల 4 న నిర్వహించబోయే అసోసియేషన్ జూనియర్, సబ్ జూనియర్ బాలురుబాలికల కబడి పోటీల ఎంపిక కోసం సైదాపురంఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఉన్న పి.సి. కబడ్డీ క్లబ్ నందునిర్వహించబడనున్నట్లుసత్యసాయి జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బి. సుహాసిని అధ్యక్షులుబి.వెంకటరమణ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపిక అయిన జిల్లా జట్టు అక్టోబర్ 10 నుండి 12వరకు రాష్ట్రస్థాయి పోటీలలో నూజివీడు నందు పాల్గొంటారని తెలిపారు ఇందులో ఏవైనా సందేహాలు తెలుసుకోవాల్సి ఉంటే సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు 8886230013 జూనియర్లు సబ్ జూనియర్ బాలురు, బాలికల జట్టులకు మాత్రమే ఎంపిక జరుగుతుందని తెలిపారు.

## డ్రగ్స్ వద్దు.. ఆరోగ్యం ముద్దు

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**పెనుకొండ అక్టోబర్ 01 తెలుగు స్వరం:** పెనుకొండ మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. డ్రగ్స్, మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. మొదట సరదాగా లేదా కుతూహలంతో ప్రారంభమయ్యే అలవాటు క్రమంగా తీవ్రమైన వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. వీటి కారణంగా శారీరకంగా, మానసికంగా అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యార్థులకు సూచించారు. రాయలసీమ ప్రగతిశీల విద్యార్థి సమాఖ్య సభ్యులు వెంకటేష్, రాహుల్ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

కళాశాల అధ్యాపకులు నారాయణస్వామి, రామాంజనేయులు, చంద్రమోహన్ మాట్లాడుతూ.. చరవాణి వ్యసనం కూడా ఒక రకమైన వ్యసనమేనని పేర్కొన్నారు. మొబైల్‌ను అవసరమైన మేరకే వినియోగించాలని, అతిగా ఉపయోగించడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాసనకోట జడ్పీ హైస్కూల్‌ను పరిశీలించిన మంత్రి సవిత

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తాం - మంత్రి



పరిగి, అక్టోబర్ 1 తెలుగు స్వరం: పరిగి మండలం శాసనకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులు, తరగతి గదులు, తాగునీరు, పారిశుద్ధ్య పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మంత్రి నేరుగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, పదో తరగతి ఫలితాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, వారి ప్రతిభను వెలికితీయడం, విద్యా ప్రమాణాలను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొ

## ఇస్లాపురం 1వ వార్డులో పెన్షన్ల పంపిణీ చేసిన శ్రీరాములు



**పెనుకొండ, అక్టోబర్ 1 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్లాపురం 1వ వార్డులో గురువారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షుడు శ్రీరాములు మాట్లాడుతూ.. పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి సవితమ్మ ప్రత్యేక చొరవ తీసుకుని రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఇందులో భాగంగా 1వ వార్డుకు రూ.1.50 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటికే రూ.55 లక్షలతో ప్రధాన రహదారి సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయని, మరో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. వార్డులో కొత్తగా 50 పెన్షన్లు అప్‌లోడ్ చేసినట్లు, 120 నూతన గృహాల కోసం దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. 80 మందికి పొజిషన్ సర్టిఫికెట్ల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అమృత్ పథకం కింద పెనుకొండ మున్సిపాలిటీకి రూ.100 కోట్ల నిధులతో గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి 0.18 టీఎంసీల నీటిని కేటాయించినట్లు శ్రీరాములు తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికీ ఫిల్టర్ వాటర్ ట్యాప్ కనెక్షన్ అందించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పనులు వేగంగా పూర్తయ్యేలా మంత్రి సవితమ్మ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీరాములు కోరారు. కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ హనుమంతు, హరి, పోతన్న, రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ధ్యేయం

**రెచ్చగొట్టే రాజకీయాలు టీడీపీ నైజం కాదు: మంత్రి సవిత**






**పెనుకొండ అక్టోబర్ 01 తెలుగు స్వరం:** అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పేర్కొన్నారు. రెచ్చగొట్టే రాజకీయాలు టీడీపీ నైజం కాదని, ప్రజల సమస్యలను పరిష్కరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని తెలిపారు. పెనుకొండ మున్సిపాలిటీలోని 21వ వార్డులో గురువారం మంత్రి సవిత ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అనంతరం రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. మున్సిపాలిటీలో రహదారులు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గోరంట్ల ఘటనపై స్పందించిన మంత్రి సవిత.. వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు రాజకీయ కుట్రలో భాగమని ఆరోపించారు. వాటాల విషయంలో తలెత్తిన వివాదాలకు రాజకీయ రంగు పులిమి టీడీపీపై నిందలు వేయడం సరికాదన్నారు. ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు నియోజకవర్గంలో అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## --- మండల ప్రత్యేక అధికారి అప్పాజీ



**సోమందేపల్లి అక్టోబర్ 1 తెలుగు స్వరం:** పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని మండల ప్రత్యేక అధికారి అప్పాజీ, రాష్ట్ర సగర, ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, ఎంఎస్ జీఓ రాజశేఖర్, ఈఓఆర్డి ప్రేమ్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ వేణుగోపాల్ స్వర్ణ , మండల కన్వీనర్ వెంకటేశు, టౌన్ అధ్యక్షులు వడ్డే సూరి, ఉపాధ్యక్షులు రమణ, మద్దిలేటి శ్రీనివాసులు, గంగాధర్ , లప్లీ సతీష్ రామకృష్ణ మన్సూర్ కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో పార్థసారథిరెడ్డి

**-- సోమందేపల్లి లో పార్టీ బలోపేతానికి కృషి**





**సోమందేపల్లి, అక్టోబర్ 1, తెలుగు స్వరం:** బీజేపీ మండల యువ నాయకులు పార్థసారథిరెడ్డి గురువారం విజయవాడలో జరిగిన బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు జీఎం శేఖర్ స్వామి తో కలిసి పలువురు రాష్ట్ర నాయకులను కలిశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర ఇన్‌చార్జి అరవింద్ భాదొరియా, కో-ఇన్‌చార్జి వినతి శ్రీనివాసన్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసరి దేవానంద్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే డా .. పీవీ పార్థసారథి లను ఆత్మీయంగా కలుసుకుని ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు.

**పార్టీ బలోపేతానికి కృషి**

సోమందేపల్లి లో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని యువ నాయకులు పార్థసారథి రెడ్డి రాష్ట్ర నాయకులకు తెలిపారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తానని పార్థసారథి రెడ్డి తెలిపారు.

## నేడు పెనుకొండలో ర్యాలీ



**పెనుకొండ అక్టోబర్ 01 తెలుగు స్వరం:** రాయలసీమ హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు సంఘీభావంగా శుక్రవారం పెనుకొండలో ర్యాలీ నిర్వహించనున్నారు. మంత్రి సవిత ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ సాగనుంది. అనంతరం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ విగ్రహానికి మంత్రి సవిత నివాళు లర్పించనున్నారు.ఉదయం 10 గంటలకు పుట్టపర్తిలోని సాయి ఆరామంలో జరిగే కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొంటారు. మదనపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన చేసే కార్యక్రమాన్ని మంత్రి సవిత వర్చువల్ విధానంలో వీక్షించనున్నారు. ఈ కార్యక్రమాలకు రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మంత్రి కార్యాలయం కోరింది.

## బీజేపీ ప్రముఖులతో పార్థసారథిరెడ్డి భేటీ

**బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన పార్థసారథిరెడ్డి**



**సోమందేపల్లి అక్టోబర్ 01 తెలుగు స్వరం:** సోమందేపల్లి మండల బీజేపీ యువ నాయకుడు ఎస్.ఆర్. పార్థసారథిరెడ్డి గురువారం విజయవాడలో బీజేపీ రాష్ట్ర నాయకులతో భేటీ అయ్యారు. శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ అధ్యక్షుడు జీఎం శేఖర్ తో కలిసి రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్లను పార్థసారథిరెడ్డి ఆప్యాయంగా కలిశారు. అలాగే పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమై పార్టీకి సంబంధించిన పలు అంశాలపై మాట్లాడారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి తదితరులతో కూడా ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ అభివృద్ధి, బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలతో కలిసి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ముందుకు సాగుతానని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు పార్థసారథిరెడ్డిని అభినందించారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881